రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 09, 2014

# గత పదేండ్లలో కాంగ్రెస్ పార్టీ సి.బి.ఐ.ని ఎలా నీచంగా వాడుకోన్నది

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

నిన్న సి.బి.ఐ. డైరెక్టర్ శ్రీ రంజిత్ సిన్హా గారి ప్రకటనను ఎకనామిక్ టైమ్స్ దిన పత్రికలో ప్రచురించారు. నిజం బయట పడింది. ఇష్రాత్ జహాన్ కేసులో అమిత్ షా పై అభియోగపత్రం నమోదు చేసిఉంటే యు.పి.ఎ. సంతోషపడి ఉండేది అని ఆయన అన్నారు. తన ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలు దుమారం రేపుతాయని తెలుసుకొన్న అతను దానిపై తన వ్యాఖ్యను అసందర్భముగా వాడారని చెబుతూ, ఒక పేలవమైన వివరణను ఇచ్చారు. సి.బి.ఐ. డైరెక్టరు ప్రకటనతో, వివరణలతో ప్రమేయము లేకుండా, యు.పి.ఎ. పదవీ కాలం చివరకు వస్తున్న తరుణములో, సి.బి.ఐ. ని వారు ఎలా నీచముగా వాడుకోన్నారో పరిశీలించడం ఉపయోగపడుతుంది.

కొందరిపై కేసులు బనాయించడానికి పోలీసులను, పరిశోధక సంస్థలను వాడుకోవడం క్రొత్తకాదు. ఎమర్జెన్సీ సమయములో సుమారు రెండు లక్షల తప్పుడు ఎఫ్.ఐ.ఆర్. లను రాజకీయ కార్యకర్తలపై బనాయించడం జరిగింది. నివారక చర్యల్లో భాగముగా నిర్బంధించిన వారిని అంతరంగిక భద్రతా నిర్వహణ చట్టం (మీసా) క్రింద, మిగిలిన వారిని ఎమర్జెన్సీ ఆదేశించిన తరువాత అమలులోకి వచ్చిన భారత రక్షణ నిబంధనల (డి.ఐ.ఆర్.) క్రింద నిర్బంధించారు. పోలీసులు నమోదు చేసిన అన్నీ ఎఫ్.ఐ.ఆర్. లుకూడా ఒకేవిధంగా ఉండేవి. ప్రతిపక్ష రాజకీయ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వాని కూలద్రోసేందుకుఉద్దేశించి పాలకేంద్రాలవద్ద లేక బస్సు స్టాపులలో తెల్లవారు జామున ప్రసంగాలు చేసారని ఆరోపించారు. ఇవి నిర్బంధించడానికి సరైన ఆధారాలే కావు. విచారకరమైన విషయం ఏమిటంటే, ఒక్క పోలీసు అధికారి కూడా నిలబడి, దానికి వ్యతిరేకముగా నేను ఈ తప్పుడు ఎఫ్.ఐ.ఆర్.ను నమోదు చేయను లేక నిరపరాధిపై కేసులు బనాయించను అని చెప్పలేదు. వారందరూ ఎమర్జెన్సీ యొక్క దౌర్జన్యానికి ఏదోఒక విధముగా సహాయ పడ్డారు.

యు.పి.ఎ. 2004-2014 సమయములో సి.బి.ఐ. ని నీచముగా వాడుకోవడములో నైపుణ్యం సంపాదించింది. సి.బి.ఐ. ఈ సమయంలో ప్రభుత్వ ఆధిపత్యములో లేదు. దానికంటే నీచమైనదేమిటంటే, అది పాలకపార్టీ అధీనంలో కొనసాగింది. వారి ఆదేశాలకు తలొగ్గే మనిషిని డైరెక్టరుగా నియమించింది. సి.బి.ఐ. డైరెక్టరు ఆదేశాల ప్రకారం నడుచు

కొంటుంది. అయన నిర్ణయమే చెల్లుతుంది. పరిశోధన జరిపిన అధికారి ఒకరి పేరును చేర్చడానికో లేక తీసేయడానికో ఉద్దేశించి తన నివేదికను తయారు చేసేవారు. దానికి ఉండాల్సిన అంతరంగిక నిబంధనలను గాలికొదిలేశారు. దాని డైరెక్టర్లకు పదవీకాలం ముగిసే సమయానికి క్రొత్త పదవులు వేచిఉండేవి. పదవీ కాలం తరువాత వారికి ఒక పదవిని చూపించేవారు. వీటిని వారిని తమవైపు మరల్చుకోవ డానికి ఉపయోగించేవారు. నిజానికి, డైరెక్టర్లకు పదవీ కాలం తరువాత గవర్నరు పదవి నుండి యు.పి.ఎస్.సి. సభ్యుని పదవి వరకు ఎర చూపేవారు. ఆ సంస్థకు ఇటీవల వరకు స్పెషల్ డైరెక్టరుగా పనిచేసి, ఇష్రాత్ జహాన్ కేసులో అమిత్ షా ను ఇరికించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ఒకరికి పదవీ విరమణముందే జామియా మిల్లియా ఇస్లామియా విశ్వవిద్యాలయానికి వైస్ చాన్సెలర్ గా నియమించారు. పత్రికల వార్తల ప్రకారం, ఆయన సి.వి.సి.లో విగిలేన్సు కమిషనర్ గా నియామకానికి కూడా ఎన్నుకోబడ్డారు.

ఇటీవల నేను ప్రధాన మంత్రికి వ్రాసిన ఒక ఉత్తరంలో అమిత్ షా, గులాబ్ చంద్ కటారియ, రాజేందర్ రాథోర్ లాంటి బీజెపీ నాయకులను సి.బి.ఐ. తప్పుడు కేసులు పెట్టినందుకుగల కారణాలను కూడా వివరంగా వ్రాసాను. అమిత్ షా కు బెయిలు ఇస్తూ హై కోర్టు ప్రధమంగా అతనికిపై ఎటువంటి కేసూ లేదని వ్యాఖ్యానించింది. గులాబ్ చంద్ కటారియా పై పెట్టిన కేసు ఎంత పేలవముగా ఉన్నదో స్పెషల్ కోర్టు ఆయనకు ముందస్తు బెయిలు ఇవ్వడాన్ని బట్టే తెలుసుకోవచ్చు. రాజేందర్ రాథోర్ విషయములో అభియోగ పత్రం నమోదు చేసేలోపే స్పెషల్ జడ్జి ఆ కేసును కొట్టేశారు. మరోవైపు సామాజ్వాది పార్టీ, బి.ఎస్.పి.లు బయటనుండి మద్దతునిస్తూ ఆధిక్యతలేని యు.పి.ఎ. ప్రభుత్వాన్ని కొనసాగనిచ్చారు. ఆ రెండు పార్టీల మద్దతును బలవంతముగా కూడగట్టేందుకు సి.బి.ఐ. ముఖ్య పాత్ర పోషించింది. వారి అధినాయకులపై ఆదాయాలతో పోలిక లేని ఆస్తులను కలిగి ఉన్నారని ఆరోపించారు.

ఎకనామిక్ టైమ్స్ పత్రికలో ప్రచురించిన ఆ ప్రకటనను చేయలేదని సి.బి.ఐ. డైరెక్టరు చెప్పడంతో మనకి పనిలేదు. ఆయన ప్రకటనను వెనక్కి తీసుకోవడముతో సంబంధం లేకుండానే సి.బి.ఐ. వారు ఆడమన్నట్టు ఆడిందనేది నిరూపించడానికి లెక్కలేనన్ని సాక్ష్యాలు ఉన్నాయి.

★★★★★